# March - 2021

ఆంధ్రజ్యోతి 5/10

## పెరటికోళ్ల పెంపకం లాభదాయకం



రైతులకు కోడిపిల్లలను అందజేస్తున్న శాస్త్రవేత్త, సర్పంచ్

బాకరాపేట, మార్చి 4: పెరటికోళ్ల పెంపకం లాభదాయకమని రాస్ కేవీకే సీనియర్ శాస్త్రవేత్త శ్రీనివాసులు తెలిపారు. గురువారం చిన్నగొట్టిగల్లు మండలం చిట్టేచెర్ల రాస్ కార్యాలయంలో పెరటికోళ్ల పెంపకంపై అవగాహన కల్పించి కోడిపిల్లలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవీకే ద్వారా [illegible] ... శాస్త్రవేత్తలు రామకుమార్, నిక్రా రిసోర్స్‌పర్సన్ వంశీ, పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి 5/10

## సస్యరక్షణతో టమోటా సాగులో నాణ్యమైన దిగుబడులు




రైతులకు జీవనియంత్రణ మందులు పంపిణీ చేస్తున్న శాస్త్రవేత్తలు

బాకరాపేట, మార్చి 5: సమగ్ర సస్యరక్షణతో టమోటా సాగులో నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చునని రాస్ కేవీకే ప్రధాన శాస్త్రవేత్తలు శ్రీనివాసులు, సుధాకర్ తెలిపారు. చిన్నగొట్టిగల్లు మండలం చిట్టేచెర్ల కేవీకే కార్యాలయంలో టమోటా సాగులో సస్యరక్షణపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం టమోటాలో సూదిపురుగు ఉధృతి ఎక్కువగా ఉందని, దీని నివారణకు లింగాకర్షణ బుట్టలు, జీవనియంత్రణ మందులు, వేపనూనెవంటివి పిచికారీ చేయాలన్నారు. అనంతరం రైతులకు లింగాకర్షణ బుట్టలు, జీవనియంత్రణ మందులు పంపిణీ చేశారు. ఎఫ్‌టీసీ వ్యవసాయ ఉపసంచాలకులు మల్లికార్జునయ్య, నిక్రా సహాయకులు వంశీకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## సమగ్ర పోషక యాజమాన్యంతో మామిడిలో అధిక దిగుబడులు



రైతులకు మ్యాంగోస్పెషల్ మిశ్రమాన్ని పంపిణీ చేస్తున్న శాస్త్రవేత్త సుధాకర్

బాకరాపేట, మార్చి 9: సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులతో మామిడిలో అధిక దిగుబడులు సాధించవచ్చునని రాస్ కేవీకే శాస్త్రవేత్త సుధాకర్ తెలిపారు. నిక్రా పథకంలో భాగంగా చిట్టేచెర్ల రాస్ కేవీకే కార్యాలయంలో మామిడిలో సమగ్ర పోషక యాజమాన్యంపై రైతులకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మామిడిలో సూక్ష్మపోషక లోపాలు కాకుండా నల్లపూత దశలో మ్యాంగో స్పెషల్ మిశ్రమాన్ని లీటరు నీటికి ఐదు గ్రాముల చొప్పున పిచికారి చేయాలని, దీని వల్ల పిందె రాలడం తగ్గి కాయ నాణ్యత పెరిగి అధిక దిగుబడులు వస్తాయన్నారు. సాయంత్రం రైతులకు మ్యాంగోస్పెషల్ సూక్ష్మపోషకాల మిశ్రమాన్ని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నిక్రా సహాయ పరిశోధకుడు వంశీకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి 5/10

## మిశ్రమ పోషకాలతో అధిక పాలదిగుబడి




రైతులకు మిశ్రమ పోషకాలందిస్తున్న శాస్త్రవేత్త శ్రీనివాసులు

బాకరాపేట, మార్చి 15: పాడి పశువులకు మిశ్రమ పోషకాలు అందించడం వలన అధిక పాల దిగుబడి లభిస్తుందని రాస్ కేవీకే సీనియర్ శాస్త్రవేత్త శ్రీనివాసులు అన్నారు. నిక్రా పథకంలో భాగంగా సోమవారం చిన్నగొట్టిగల్లు మండలం చిట్టేచెర్లలో పశుపోషణ, పశు గ్రాస సాగుపై రైతులకు శిక్షణ ఇచ్చారు. అనంతరం రైతులకు మిశ్రమ పోషకాలను పంపిణీ చేశారు.శాస్త్రవేత్తలు రామకుమార్, వంశీకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# నూనెగింజల పంటల సాగుతో అధిక లాభాలు

పుత్తూరు టౌన్, మార్చి 12: రబీ సీజన్‌లో నూనెగింజల పంటల సాగు చేపట్టి రైతులు అధిక లాభాలు పొందవచ్చని తిరుపతిలోని రాస్ కృషివిజ్ఞానకేంద్ర శాస్త్రవేత్త శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం మండలకేంద్రంలో ఆయన రైతులతో మాట్లాడుతూ, ఆరుతడిపంటలైన నువ్వులు, వేరుశనగ, పొద్దుతిరుగుడు సాగుతో అధిక దిగుబడులు సాధించవచ్చని సూచించారు. తక్కువ ఖర్చు, నీటి తడులను అందిస్తే చాలన్నారు. ఇందుకు విత్తన సాయం, సాగు పద్ధతులు, నూర్పిడి యంత్రాలను రాయితీతో అందజేస్తున్నట్లు చెప్పారు. అనంతరం పలుగ్రామాల్లో సాగవుతున్న పంటలను అధికారులు పరిశీలించారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ ఏడీ మల్లికార్జునయ్య, రాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


వేరుశనగ పంట పరిశీలిస్తున్న ఏడీ తదితరులు



# సస్యరక్షణతో మంచు పురుగు నివారణ

భాకరాపేట: సస్యరక్షణ చర్యలతోనే మామిడిలో తేనే మంచు పురుగు నివారణ సాధ్యమని ఎస్వీ వ్యవసాయ కళాశాల అధిపతి బి.రవీంద్రనాథరెడ్డి, సేద్య విభాగాధార్యులు హేమలత అన్నారు. సోమవారం మండలంలోని చిట్టేచెర్ల గ్రామంలో ప్రపంచ జల దినోత్సవం, ఆటవిక వ్యవసాయ పథకంపై రైతులకు అవగాహన కల్పించారు. జాతీయ వాతావరణ అనుకూలిత వ్యవసాయ పథకం కింద చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. నీటి సంరక్షణ పద్ధతులు, నేల ఆరోగ్య సంరక్షణ, భూసార ఆధారిత ఎరువుల వాడకం, నేల, నీటి కాలుష్య కారకాలు గురించి వివరించారు. ఈ సందర్భంగా ఉద్యానవనశాఖ అధికారి రామకృష్ణారెడ్డి మాట్లాడారు. చిట్టేచెర్ల సర్పంచ్ మహేంద్ర చేతుల మీదుగా రైతులకు అధిక దిగుబడులను ఇచ్చే వశు గ్రాసం రకం కో.ఎఫ్.ఎస్-31 విత్తనాలను అందజేశారు. కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్త శ్రీనివాసులు, వ్యవసాయాధికారి సంజీవరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.


విత్తనాలను అందజేస్తున్న సర్పంచ్ మహేంద్ర

## వ్యవసాయ విత్తనాభివృద్ధి కేంద్రాలను అభివృద్ధి చేయాలి

**క్షేత్ర దినోత్సవ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన అధికారి ఏడీఆర్ ప్రశాంతి**



విశాలాంధ్ర - సత్యవేడు : ప్రతి రైతు వ్యవసాయ విత్తన అభివృద్ధి కేంద్రాలను అభివృద్ధి చేయాలని తిరుపతి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం ఏడిఆర్ ప్రశాంతి కోరారు. గురువారం సత్యవేడు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పలువురు రైతులు సాగుచేసిన వేరుశనగ క్షేత్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా రాజగోపాలపురం గ్రామంలో రైతు రామచంద్రరాజా సాగుచేస్తున్న వేరుశనగ క్షేత్ర ప్రాంగణంలో జరిగిన కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ముఖ్య అతిథులుగా జిల్లా వై ఎస్ఆర్సీపి కార్మిక సంఘం అధ్యక్షుడు బిరేంద్ర వర్మ, రాస కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త శ్రీనివాసులు, వ్యవసాయ శాస్త్ర వేత్తలు మహేశ్వర్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. .తదనంతరం రాజగోపాల పురంలో రైతు రామచంద్రరాజా సాగుచేసిన పదహైదు ఎకరాల వేరుశనగ పంట క్షేత్రాన్ని పరిశీలించి వేరుశనగ పీకే యంత్రాల పనితీరును వ్యవసాయ శాస్త్రవేత్తలు చూడడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుపతి వ్యవసాయ పరిశోధన కేంద్ర శాస్త్రవేత్త వాణి, వ్యవసాయ శాఖ ఏడి రమేష్ రెడ్డి, ఏఓ గౌరీ, పలువురు సచివాలయ సిబ్బంది, తిరుపతి వ్యవసాయ పరిశోధన విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఆధునిక పద్ధతులతో అధిక దిగుబడులు

పుత్తూరు: రైతులు ఆధునిక పద్ధతుల్లో పంటలు సాగు చేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని రాస్ కేవీకే శాస్త్రవేత్త శ్రీనివాసులు సూచించారు. మండలంలోని తొరూరు, నేషనూరు, గోపాలకృష్ణాపురాల్లో శుక్రవారం రాస్ కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నువ్వుల విత్తనాలు పంపిణీ చేశారు. సస్యరక్షణ చర్యలు చేపట్టడానికి మందులు అందించారు. అనంతరం ప్రొద్దుతిరుగుడు, వేరుసెనగ పంటలను పరిశీలించారు. డీడీఏ మల్లికార్జునయ్య, పుత్తూరు ఏడీఏ రమేష్‌రాజు, నారాయణవనం ఏవో విజయ్‌కుమార్ పాల్గొన్నారు.



# విత్తనాల అభివృద్ధికి సహకరించండి

సత్యవేడు: శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన వేరుసెనగ, నువ్వులు, పెసల విత్తనాల అభివృద్ధికి రైతులు సహకారం అందించాలని తిరుపతి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం ఏడీఆర్ ప్రశాంతి కోరారు. రాజగోపాలపురంలోని వేరుసెనగ క్షేత్రాలను గురువారం శాస్త్రవేత్తలు పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ.. అధిక భూమి ఉన్న రైతులు విత్తన అభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నాణమైన విత్తనాల కోసం తమను సంప్రదించాలని సూచించారు. జిల్లా వ్యవసాయ డిప్యూటీ డైరెక్టర్ మల్లికార్జునయ్య, శాస్త్రవేత్తలు శ్రీనివాసులు, వాణీ, మహేశ్వరరెడ్డి, కిరణ్‌కుమార్, ఏడీఏ రమేష్‌రెడ్డి, ఏవో గౌరి, వైకాపా కార్మిక సంఘం అధ్యక్షుడు బీరేంద్రవర్మ పాల్గొన్నారు.


వేరుసెనగ క్షేత్రాన్ని పరిశీలిస్తున్న ఏడీఆర్ ప్రశాంతి